వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

• శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు • అలరించిన శోభాయాత్ర • కనుల పండువగా ఉట్టికొట్టే కార్యక్రమాలు



పరిగి: పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

ధారూరు మండల కేంద్రంలో..

పరిగి, ఆగస్టు 26: పరిగి పట్టణంలో సోమవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఉత్సవాలలో భాగంగా పరిగి పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవా లయం నుంచి తుంకులగడ్డలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం వరకు శ్రీ కృష్ణ శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో పూజ, ఉట్టి కొట్టే కార్యక్రమాలు జరిపారు. పూజలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో మాజీ సర్పంచ్ సిద్ధాంతి పార్థసారథి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.సురేందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, కౌన్సిలర్లు ఎదిరె కృష్ణ, శ్రీనివాస్, కులకచర్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హరికృష్ణ, వివిధ పార్టీల నాయకులు పెంటయ్యగుప్తా, ఎర్రగడ్డపల్లి కృష్ణ, హన్మంతు, ఆకారపు రాజు, మల్లేశ్, సేవ్యానాయక్ పాల్గొన్నారు.

తాండూరు: శ్రీకృష్ణుడి జన్మదిన వేడుకలు తాండూరు నియోజకవర్గంలో సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. విద్యార్థులు శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణతో కోలాటం, చెక్క భజన, యోగ్ చాప్‌తో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గుడి, బడిలో ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. శ్రీ కృషుడి వేషంలో ఉన్న చిన్నారులు శోభాయాత్ర నిర్వహించి పోటీపడి పైకెగురుతూ పెరుగు ఉట్టిని పగులగొట్టారు. ఉత్తమ వేషధారణ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

వికారాబాద్: వికారాబాద్ పట్టణంలోని శ్రీ వివేకావాణి విద్యాలయంతో పాటు ఆయా పాఠశాలల్లో, ఇండ్లలోని చిన్నారులను శ్రీ కృష్ణ, గోపికల వేషధారణలో అందంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయుడు నాగయ్య, స్థానిక కౌన్సిలర్ల గాయత్రీ లక్ష్మణ్ మాట్లాడుతూ శ్రీకృష్ణుడు కారణ జన్ముడని దుష్టశిక్షణ శిష్టరక్షణ చేయడానికి దశావతారాలలో శ్రీకృష్ణ అవతారం ఒకటని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఉట్లు కొట్టారు. అలాగే శ్రీకృష్ణ గోపికల వేషధారణలు కాలనీ వాసులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు లక్ష్మణ్, శ్రీకాంత్ , సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు.

కొడంగల్: మండల పరిధిలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులతో కృష్ణుడి వేషధారణలో బాలగోకులాన్ని నిర్వహించి ప్రత్యేక ఆకర్షణ చిన్నారులకు బహు మతులను అందజేశారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను కృష్ణుడి వేషధారణతోఅలంకరించుకొని మురిసిపోయారు. దాంతో ప్రతి ఇంటా కృష్ణుడి సందడి నెలకొన్నది.

బొంరాస్‌పేట: శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని సోమవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. దేవాలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు, భజనలు చేశారు. అర్ధరాత్రి దాటాక శ్రీకృష్ణుడి కి డోలారోహణం నిర్వహించారు. మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాలలో విద్యా ర్థులు, ఉపాధ్యాయులు జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గోపికలు, కృష్ణుని వేషధారణలతో అలరించారు. పాటలు పాడుతూ కోలాటం ఆడారు. అనంతరం చిన్నారులతో ఉట్టికొట్టించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కూడా జన్మాష్టమిని ఘనంగా జరుపుకున్నారు.

ధారూరు: మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల, భారతీ విద్యామందిర్ పాఠశాల విద్యా ర్థులు శ్రీకృష్ణా, గోపికల వేషధారణతో హనుమాన్ మందిర్ నుంచి మెయిన్‌రోడ్డు గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధు, యాద య్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కులకచర్ల: మండల కేంద్రంలోని కేవీఎం పాఠశాలలో విద్యార్థులతో వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్‌రావు పాల్గొన్నారు. కులకచర్ల, చౌడాపూర్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

మర్పల్లి: మండల కేంద్రంతో పాటు పట్లూర్, కొంషట్‌పల్లి, సిరిపురం తదితర గ్రామాలలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో ఉట్టీలు పగులగొట్టారు. చిన్నారుల వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. పట్లూర్‌లో వేడుకల్లో మోమిన్‌పేట్ సీఐ ఆంజనేయులు ఎస్సై సురేశ్, యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కులకచర్లలో..

మర్పల్లిలో..

ఘనంగా కొరివి కృష్ణస్వామి జయంతి

పరిగి: కృష్ణస్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్

కులకచర్ల: కొరివికృష్ణస్వామి ముదిరాజ్ జయంతిని నిర్వహిస్తున్న ముదిరాజ్ సంఘం, వివిధ సంఘాల నాయకులు

పరిగి, ఆగస్టు 26 : హైదరాబాద్ తొలి మేయర్ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 131వ జయంతి సందర్భంగా సోమవారం పరిగిలోని ఆయన విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కొరివి కృష్ణస్వామి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కృష్ణస్వామికి నివాళులర్పించిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ దోమ రాంచంద్రయ్య, కృష్ణ, మాణిక్యం, నాగేశ్వర్, నారాయణ, పర్శమోని బాబయ్య, అశోక్, రమేశ్, బందయ్య తదితరులు ఉన్నారు.

కులకచర్ల: అణగారిన ప్రజల కోసం అహర్నిశలు కృషిచేసిన గొప్ప వ్యక్తి, హైదరాబాద్ తొలిమేయర్ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ అని ముదిరాజ్ సంఘం రాష్ట్ర యువత ఉపాధ్యక్షుడు ఎంవీ బుగ్గయ్య అన్నారు. సోమవారం కులకచర్ల మండల కేంద్రంలో కృష్ణస్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నానకీరాం చవాన్, పీఎన్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చర్మన్ తుప్పలి వెంకటేశ్, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ రుక్మొద్దీన్, దళిత సంఘాల నాయకులు వినోద్‌కుమార్, మహేశ్, జానీ, రవి, ప్రవీణ్, రమేశ్, గిరిజన సంఘాల నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

బషీరాబాద్: తాండూరులో నిర్మించే ముదిరాజ్ భవన నిర్మాణానికి తగిన సహాయం అందించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్, వెంకటేశ్ మహారాజ్‌లు అన్నారు. కృష్ణస్వామి ముదిరాజ్ జయంతిని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలో మండలంలోని ముదిరాజ్ సోదరులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సహకారంతో తాండూరులో ముదిరాజ్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించారన్నారు. కార్యక్రమంలో మత్స్య కారుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్, సంగేమ్ హన్మంతు, లొంకా నర్సింహులు, మంతట్టి సురేశ్, మోహన్ ముదిరాజ్, నరేందర్, సాముల రాజు, భీమయ్య, రవి, జగ దీశ్, శ్రీనివాస్, అనిల్, శేఖర్, బుగ్గప్ప, రాజు, కాశప్ప, మాణిక్యప్ప, నవీన్, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్, ఆగస్టు 26: వికారాబాద్ శ్రీ అనంత పద్మనాభ స్వామిని సోమవారం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి దర్శించుకున్నారు. తాండూరులో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వెళుతూ మార్గ మధ్యలో అనంతపద్మనాభ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, సీనియర్ నాయకులు కేపీ రాజు, వికారాబాద్ నియోజకవర్గ బీజేపీ పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు, మాజీ ఎంపీటీసీ శరణరెడ్డి తదితరులు ఉన్నారు.

29న విగ్రహాల ప్రతిష్ఠాపన

బొంరాస్‌పేట, ఆగస్టు 26 : మండలంలోని రేగడిమైలారంలో నూతనంగా నిర్మించిన బసవణ్ణ దేవాలయంలో ఈ నెల 29వ తేదీన విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపీటీసీ జగదీశ్వరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిష్ఠాప నోత్సవాలలో భాగంగా గురువారం వరకు వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు ఆయన తెలిపారు. 29 గురువారం ఉదయం 9.55 గంటలకు సిద్ధిలింగ మహాస్వామి చేతుల మీదుగా పూజా కార్యక్ర మాలు నిర్వహించి విగ్రహాల ప్రతిష్ఠాపన నిర్వహిస్తామని తెలిపారు. ప్రతిష్ఠాప నోత్స వాలకు వీరశైవ సమాజం సభ్యులు, భక్తులు, ప్రజలు హాజరై జయప్రదం చేయాలని జగదీశ్వరయ్య కోరారు. ప్రతిష్ఠాపన సంద ర్భంగా దేవాలయాన్ని ముస్తాబు చేశారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

బొంరాస్‌పేట, ఆగస్టు 26 : గ్రామాలు, గిరిజనతండాల్లో మౌలిక సౌకర్యాలను కల్పించడానికి తమపార్టీ కృషి చేస్తుందని బీజేపీ నాయకులు బాబయ్యనాయుడు, మాజీ వైస్ ఎంపీపీ శ్రావణ్‌గౌడ్ అన్నారు. పల్లె పలకరింపు కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని మదన్‌పల్లి, మదన్‌పల్లితండా, సూర్యానాయక్‌తండా, గట్టెగానితండా, టేకులగడ్డతండాల్లో బీజేపీ నాయకులు పర్యటించి ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఎంపీ డీకే అరుణ సహకారంతో తండాలు, గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతామని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జగదీశ్వర్, శ్రీనివాస్, రాజు, మల్లేశం పాల్గొన్నారు.

ఆలయానికి మైక్‌సెట్ అందజేత

దోమ, ఆగస్టు 26: మండల పరిధిలోని పాలేపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయానికి చేవెళ్లకు చెందిన మహేశ్వర్‌రెడ్డి మైక్ సెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు సన్మానించి అభినందించారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

బొంరాస్‌పేట, ఆగస్టు 26 : విద్యార్థినులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై అబ్దుల్ రవూఫ్ అన్నారు. సోమవారం మండలంలోని బొట్లవానితండా గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు బాల్య వివాహాలు, పోక్సోచట్టం, గుడ్‌టచ్ బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, షీ బృందాలు, ఈవ్ టీజింగ్, 100 డయల్‌పై ఎస్సై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు ఆడపిల్లలకు చిన్నతనంలో పెళ్లిళ్లు చేస్తున్నారని, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించి బాలికలు వీటిని ప్రతిఘటించాలని సూచించారు. సైబర్ నేరా లపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాలికలను ఆకతాయిలు వేధించినా షీ బృందా లకు సమాచారం అందించాలని, ఆపదలో ఉంటే 100కు డయల్ చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విక్రంసింగ్ రాథోడ్, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.

వేలంతో ఆదాయం..

పెద్దేముల్, ఆగస్టు 26: టెంకాయల, పార్కింగ్ వేలంతో అంబురామేశ్వర ఆలయానికి రూ. 1,07,500 ఆదాయం సమకూరినట్లు ఆలయ కమిటీ చైర్మన్ వెం కటేశం, ప్రధాన కార్యదర్శి అంజయ్య తెలిపారు. సోమవారం శ్రీ అంబురామేశ్వర స్వామి జాతర ఉత్సవాల నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో టెంకాయల, వాహనాల పార్కింగ్ వేలాన్ని నిర్వహించారు. వాహనాల పార్కింగ్‌ను ఓమ్లానాయక్ తండా గ్రామానికి చెందిన సికందర్ చౌహాన్ రూ.25,000/- వేలకు దక్కించుకోగా, టెంకాయల వేలాన్ని జయరాం తండా(ఓ) గ్రామానికి చెందిన వినోద్ చౌహాన్ రూ.82,500/-వేలకు దక్కించుకొన్నారు.

ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురి కాకుండా కాపాడాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకుడు మహిపాల్

వికారాబాద్, ఆగస్టు 26 : వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలోని ప్రభుత్వ స్థలాలు, పార్కులు కబ్జాకు గురవుతున్నాయని, వాటిని మున్సిపల్ అధికారులు గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ డిమాండ్ చేశారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రం సీపీఎం పార్టీ కార్యాలయంలో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబ్జాకు గురవుతున్న పార్కులను గుర్తించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా పార్కు స్థలాల్లో చిన్నారులు, కాలనీ వాసులకు పిల్లలకు ఆటవస్తులు ఏర్పాటు చేస్తే శారీరక, మానసికంగా ఆరోగ్యంగా ఉం టారన్నారు. కాలనీలలో రోడ్లు, మురుగు కాల్వలు, వీధి దీపాలు ఏర్పాట్లు చేయ్యాలన్నారు. పార్కులను, ఖాళీ స్థలాలను, కొంతమంది కబ్జాలు చేస్తూ ఉంటే చూస్తూ ఊరుకున్న అధికారులను జిల్లా కలెక్టర్ వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు సతీశ్ కన్నయ్య, ముత్యం, శ్రీను పాల్గొన్నారు.

టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా సత్యనారాయణరెడ్డి

పరిగి, ఆగస్టు 26: టీయూటీఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పి.సత్యనారాయణరెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం పరిగిలోని జడ్పీహెచ్ఎస్ నెం.1లో జరిగిన జిల్లా కార్యవర్గ సమా వేశంలో జిల్లా నూతనకమిటీని ఎన్నుకున్నారు. టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా పి.సత్య నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.సుదర్శన్, గౌరవాధ్యక్షుడిగా యు.బస్వరాజ్, సంయుక్త కార్యదర్శిగా ఎం.డి.సమియోద్దీన్, ఉపాధ్యక్షులుగా సీహెచ్ శివప్ప, ఆర్థిక కార్యదర్శిగా ఎక్కాలి భాస్కర్, మహిళా సంయుక్త కార్యదర్శిగా వై.బాలమణి, ఉపాధ్యక్షురాలిగా ఎం.అనిత, అసోసియేట్ అధ్యక్షుడిగా శ్రీనివాస్, కార్యదర్శులుగా డి.ఎల్లయ్య, బాలకృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పి.సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన కొత్త పెన్షన్ పథకం వద్దని, పాత పెన్షన్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకుడు గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం పర్యవేక్షణా పోస్టులైన ఎంఈవోల ఖాళీలు ఎంపీఈవోలుగా మార్చి పదోన్నతులు ద్వారా భర్తీ చేయాలన్నారు.

ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదు

పెద్దేముల్, ఆగస్టు 26 : వినాయక ఉత్సవాల నేపథ్యంలో పోలీసు శాఖ తరపున డీజేలకు ఎలాంటి అనుమతి లేదని, కాదని ఎవరైనా డీజేలను పెడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దేముల్ ఎస్ఐ కె.గిరి హెచ్చరించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు సంబంధిత నిర్వాహకులు పోలీసు పర్మిషన్‌ను తప్పకుండా తీసుకోవాలని సూచించారు. రహదారులకు అడ్డంగా ఉండే విధంగా, ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా వినాయక మండపాలను ఏర్పాటు చేయడానికి వీలు లేదన్నారు. వినాయక మండపాలకు విద్యుత్ వైర్లను అమర్చే సమయంలో నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అందుకు సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల అనుమతులను కూడా తప్పకుండా తీసుకోవాలన్నారు.

టాన్స్‌ఫార్మర్‌ను పట్టుకొని.. గాయాలు

ఖైరతాబాద్, ఆగస్టు 26: అందరూ చూస్తుండగానే ఓ వ్యక్తి ట్రాన్స్‌ఫార్మర్‌ను పట్టుకున్నాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డాడు. పంజాగుట్ట పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గుర్తు తెలియని ఓ వ్యక్తి కొంత కాలంగా బంజారాహిల్స్‌లోని ముఘకంజా కళాశాల వద్ద తిరుగుతున్నాడు. సోమవారం అక్కడే ఐసీఐసీఐ బ్యాంకు వద్ద ఉన్న ఓ ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కి దానిని పట్టుకున్నాడు. దీంతో తీవ్రమైన కాలిన గాయాలతో కిందపడిపోయాడు. స్థానికులు సమాచారమివ్వగా, ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు అతడిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అతడు మహారాష్ట్ర నుంచి వచ్చాడని, మతిస్థిమితం సరిగా లేదని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వినాయక ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

ధారూరు, ఆగస్టు 26: త్వరలో నిర్వహించే వినాయక ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ధారూరు గ్రామ పెద్దలు అన్నారు .సోమవారం ధారూరు గ్రామ వినాయక నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ధారూరు గ్రామ వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా లింగంపల్లి అశోక్, గౌరవ అధ్యక్షుడిగా బుచ్చయ్యగౌడ్, ఉపాధ్యక్షులుగా ఉప్పు శశాంక్, రాఘవేందర్‌గౌడ్, ప్రధానకార్యదర్శిగా రవీందర్‌గౌడ్, కార్యదర్శులుగా గిరిగౌడ్, కుమార్‌గౌడ్, కోశాధికారిగా రఘుగౌడ్, కమిటీ సభ్యులుగా వెంకటేశ్, నర్సింహ, కుమ్మరి రాము, సుధాకర్ యాదవ్, శివ, మల్లేశ్, పోటారి మహేష్, శివకుమార్, సాయి కార్తీక్ రెడ్డి ఎంపికైనట్లు తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుడు రఫీక్ పాషా మృతి

దోమ, ఆగస్టు 26 : మండల పరిధిలోని బొంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఉప సర్పంచ్ రఫీక్ పాషా సోమవారం మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో గుండె పోటుతో మృతి చెందాడు. రఫీక్ పాషా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి అని మంచితనానికి మారుపేరు అని, మృదుస్వభావి, కలుపుగోలు మనిషి అని ఆయన మృతి బీఆర్ఎస్‌కుతీరని లోటు అని పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326218

FARM PLOT SALE

★ యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ప్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో & బాలానగర్ జడ్చర్ల బెంగుళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో ప్లాట్లు కలవు. స్పాట్ రిజి|| 7780483434.
NT-332574

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఓయూలో స్టేట్ లిబరేషన్ క్రికెట్ టోర్నీ

హైదరాబాద్, ఆట ప్రతినిధి: సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సెప్టెంబర్ 6 నుంచి స్టేట్ లిబరేషన్ క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నారు. ఇందుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ), తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (సీఏటీ) మద్దతునిస్తున్నట్లు టోర్నీ నిర్వాహకులు బీటెక్ తేజ పేర్కొన్నాడు. రాజకీయ పార్టీలకు అతీతంగా నాయకులందరూ ఇందులో భాగమవుతున్నట్లు ఆయ న తెలిపాడు. దాదాపు 100 జట్లు పోటీ పడే అవకాశమున్న ఈ టోర్నీలో ఒక్కో జట్టుకు ఎంట్రీ ఫీజును రూ.1,500లుగా నిర్ణయించారు. విజేతకు రూ.25 వేలు, రన్నరప్‌కు రూ.10 వేల చొప్పున నగదు బహుమతి అందజేయనున్నారు. టోర్నీలో పోటీపడాలనుకునే వారు ఈ నెల 30లోగా రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. వివరాలకు 8886489896, 6281850768 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

గ్రేటర్‌లో పలు చోట్ల వర్షం .. మరో రెండు రోజులు వర్ష సూచన

సిటీబ్యూరో, ఆగస్టు 26 (నమస్తే తెలంగాణ): ఉపరితల ఆవర్తనం ప్రభావంతో గ్రేటర్‌లోని పలు చోట్ల తేలికపాటి జల్లులు కురిశాయి. లంగర్‌హౌస్, గాజులరామారం, ఆసిఫ్‌నగర్ విజయనగర్ కాలనీ, జీడిమెట్ల, కార్వాన్ తదితర ప్రాంతాల్లో జల్లులు పడ్డాయి. ఆవర్తనం కొనసాగుతుండటంతో రాగల మరో రెండు రోజులు గ్రేటర్‌లోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా నగరంలో ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరిగాయి. సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 31.0 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 23.8 డిగ్రీలు, గాలిలో తేమ 74 శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

పేకాట స్థావరంపై దాడి..

12మంది అరెస్ట్, సెల్‌ఫోన్లు, రూ.1.90,600 స్వాధీనం

జవహర్‌నగర్, ఆగస్టు 26: అరుంధతినగర్‌లోని పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. జవహర్‌నగర్ పీఎస్ ఎస్‌హెచ్‌వో నాగరాజు కథనం ప్రకారం.. అరుంధతినగర్ అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్నట్టు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మల్కాజిగిరి ఎస్‌వోటీ, జవహర్‌నగర్ పోలీసులు కలిసి దాడిచేశారు. 12మందిని అరెస్ట్ చేసి, సెల్‌ఫోన్లు, రూ.1,90,600 నగదును స్వాధీనం చేసుకున్నారు. పేకాట రాయుళ్లు నవీన్‌రెడ్డి, ముత్యాల శివకుమార్, చింతల శ్రీనివాస్‌రెడ్డి, పబ్బు శ్రీకాంత్, వక్కంటి శ్రీనివాస్‌రావు, కిందరి మల్లేశ్, ఎండీ ఇమ్రాన్, ఎండీ కాశీం, పెద్దాపురి రాజు, చిలుకల మణికంఠ, ఇల్లురి వెంగళ్‌రెడ్డి, వంగరి బాబును అదుపులోకి తీసుకొని జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థి ఆత్మహత్య

మల్కాజిగిరి, ఆగస్టు 26: విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. మారుతీనగర్‌కు చెందిన రాజేందర్ లారీ డ్రైవర్. అతడికి భార్య లలిత, ఇద్దరు కుమారులున్నారు. కొన్ని రోజుల కిందట భార్య లలితతో పాటు పెద్ద కుమారుడు నవీన్ ఊరెళ్లారు. ఇంట్లో తండ్రితో పాటు డిగ్రీ చదువుతున్న చిన్న కుమారుడు తరుణ్ (20) ఉన్నాడు. ఆదివారం ఉదయం రాజేందర్ డ్యూటీకి వెళ్లాడు. తిరిగి రాత్రి ఎనిమిది గంటల సమయంలో తండ్రి ఇంటికి వచ్చి తలుపులు తీయమని ఎన్నిసార్లు కొట్టినా.. లోపలి నుంచి అలికిడి లేదు. దీంతో స్థానికుల సహాయంతో ఇం టి తలుపులు తెరిచి చూడగా.. తరుణ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు.

ప్రేమ విఫలమై.. కానిస్టేబుల్ ఆత్మహత్య

మల్కాజిగిరి, ఆగస్టు 26: ప్రేమ విఫలమై ఆర్‌పీఎస్ఎఫ్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. మౌలాలి ఆర్‌పీఎస్ఎఫ్‌లో వవన్‌కుమార్